# ద్విసహస్ర గళ పద్యార్చన -22.08.2023




## నిర్వహణ: తెలుగు విభాగం

దీ.22.08.2023 నాడు కె.బి.యన్. కళాశాలలో నిర్వహించటం జరిగింది. మన అమ్మ భాష తెలుగులో వచ్చిన మొదటి రచన మహాభారతం ఐదవ వేదంగా ప్రసిద్ధి పొందిన మహాభారతం ఎన్నో ధర్మాలు, శాస్త్ర విషయాలకు నిలయం. అటువంటి గొప్ప ఇతిహాసాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువాదం చేసి 'ఆదికవి'గా తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వతంగా కీర్తి పొందాడు నన్నయ మహాకవి. నన్నయ చేసిన మహాభారతానువాదంతో తెలుగు సాహిత్యంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఈ సువర్ణ ఘట్టం ఆవిష్కృతమై ఇప్పటికీ వేయి సంవత్సరాలు అవుతోంది. ఈ అపురూపమైన సందర్భాన్ని పురస్కరించుకొని అమ్మ భాష సేవకు పునరంకితం కావాలనే సంకల్పంతో 'ద్విసహస్రగళ పద్యార్చన'కు శ్రీకారం చుట్టింది కాకరపర్తి భావనారాయణ కళాశాల.

కేవలం పాఠ్యపుస్తకాల విద్యను మాత్రమే బోధించడం కాకుండా విద్యార్థులను తెలుగు భాషాభిమానులుగా, మాతృభాష ప్రేమికులుగా తయారు చేసేందుకు మన కళాశాల చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. ఇందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్ర మహాభారత అవతరణ సహస్రాబ్ధిని పురస్కరించుకొని, 2000 వేల మంది విద్యార్థులకు నన్నయ రాసిన భారతము నుండి 108 పద్యాలు నేర్పించి, వారితో సామూహికంగా పద్యపఠనం చేయించాలనే గొప్ప ఆలోచన చేసింది.

ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్న భాషల్లో తెలుగు కూడా ఉందని ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత పరిస్థితులు కూడా అందుకు అనుగుణంగానే ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు భాషా పరిరక్షణ ఉద్యమం లో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి పూనుకుంది. తెలుగు భాషకు ఆయు పట్టు అయిన పద్యాలను కళాశాలలోని చదివే విద్యార్థులకు నేర్పించి, తద్వారా భాషా పరిరక్షణకు పాటుపడాలని నిశ్చయించుకుంది. ఈ ఆలోచనకు ప్రతిరూపమే 'ద్విసహస్రగళ పద్యార్చన'.

## మహాభారత శోభాయాత్ర

దీ.22.08.2023 ఉదయం 7:30కు 1000 మంది విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, అధ్యాపకులు కళాశాలయాజమాన్యం, కవులు, కళాకారులు, రచయితలు, అధికారులు ప్రజాప్రతినిధులతో కె.బి.ఎన్. కళాశాల నుండి తుమ్మలపల్లి వారి క్షేత్రియ కళాక్షేత్రం వరకు మహాభారత గ్రంథాలు పల్లకిలో ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రారంభకులు గౌరవనీయులు శ్రీ వెల్లంపల్లి శ్రీనివాస్ గారు శాసనసభ్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, విశిష్ట అతిథిగా గౌరవనీయులు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు, మేయర్ విజయవాడ నగరపాలక సంస్థ, గౌరవ అతిథులు గౌరవనీయులు శ్రీ ఎస్. ఢిల్లీరావు గారు, కలెక్టర్ ఎన్టీఆర్ జిల్లా, గౌరవనీయులు శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు కమిషనర్ విజయవాడ నగరపాలక సంస్థ, గౌరవనీయులు శ్రీ క్రాంతి రాణా టాటాగారు కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయవాడ, మరియు కళాశాల యాజమాన్య

సభ్యులు,పురప్రముఖులు మొదలగు వారు పాల్గొని తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు పురవీధులలో ఊరేగింపుగా వెళ్లి తెలుగు పాటలు పద్యాలతో తెలుగు తల్లి పాదాలకు మహాభారత గ్రంథాలని సమర్పించడం జరిగింది.

## ద్విసహస్రగళ పద్యార్చన

ది. 22.08.2023 సాయంత్రం 04.00 గంటలకు 2000 మంది విద్యార్థులతో ఒకే సమయంలో నన్నయ మహాభారతం నుండి 108 పద్యాలను 36 నిమిషాల్లోనే పఠించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు మాజీ ఉపరాష్ట్రపతి, ప్రత్యేక అతిథి గౌరవనీయులు శ్రీ వెల్లంపల్లి శ్రీనివాస్ గారు శాసనసభ్యులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, విశిష్ట అతిథి బ్రహ్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు గారు పద్మశ్రీ పురస్కార గ్రహీత మహా సహస్రావధాని, గౌరవ అతిథులు శ్రీ ఎల్వి సుబ్రహ్మణ్యం గారు పూర్వ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆచార్య జి. జ్ఞానమణి గారు ఉపకులపతి కృష్ణా విశ్వవిద్యాలయం, ఆచార్య పి. రాజశేఖర్ గారు ఉపకులపతి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మొదలగు వారు పాల్గొని ప్రసంగించారు.కళాశాల కమిటీ సభ్యులు, ప్రిన్సిపాల్ గారు అధ్యాపకులు పాల్గొన్నారు. అతిథుల ప్రసంగాల తర్వాత అతిథులకు సత్కారం, ఎంపిక చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాల పంపిణీ, చివరగా వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

********



# మహాభారత శోభాయాత్ర


ABN


मेडिकल
स्टोर
दवाई की
दुकान
కొత్తపేట, విజయవాడ-1.
(స్వయంప్రతిపత్తి)
SKPVV
INSTITUTIONS


కళాక్షేత్రం
కాకరపర్తి భావనారాయణ కళాశాల
(స్వయంప్రతిపత్తి)
కొత్తపేట, విజయవాడ-1.
(నిర్వహణ: ఎస్.కె.పి.వి.వి. హిందూ హై స్కూల్స్ కమిటీ)
ఆంధ్రమహాభారత అవతరణ సహస్రాబ్ది సందర్భంగా నిర్వహిస్తున్న
మహాభారత శోభాయాత్ర
నిర్వహణ : తెలుగు విభాగం


కళాక్షేత్రం

# ద్విసహస్రగళ పద్యార్చన









ద్విసహస్ర గళ పద్యార్చన చేస్తున్న విద్యార్థులు



సభలో ప్రసంగిస్తున్న గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు, మాజీ ఉప రాష్ట్రపతి




బ్రహ్మశ్రీ డా. గరికిపాటి నరసింహ రావు గారు, మహా సహస్రావధాని ప్రసంగం



విద్యార్థులను అభినందిస్తున్న ఎం.వెంకయ్యనాయుడు, అవధాని గరికపాటి నరసింహారావు, ఎల్.వి.సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే వెలంపల్లి తదితరులు



పద్యాలు పఠిస్తున్న విద్యార్థులు

# తెలుగుతోనే మన వెలుగు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**చిట్టినగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** తెలుగుతోనే మన వెలుగు ఉంటుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. ఆంధ్రమహాభారతం రచించి 1000 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంతో పాటు ఆ రచనను ప్రోత్సహించిన రాజరాజనరేంద్రుడు విజయవాడ ప్రాంతంలో పట్టాభిషిక్తుడై 1000 ఏళ్లు పూర్తికావడంతో కాకరపర్తి భావనారాయణ(కేబీఎన్) కళాశాలలో నన్నయ రచించిన 108 పద్యాలను పఠించే ద్వి సహస్ర గళ పద్యార్చన ఘట్టం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడారు. మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాషే మన అస్తిత్వం. ఘనమైన తెలుగుదనాన్ని రాబోయే తరాలకు ఘన చరిత్రగా మనం అందించాలంటే భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. భాష గొప్పతనం తెలుసుకోవాలంటే తెలుగు పద్యం గురించి తెలుసుకుని తీరాలి. తెలుగు సంస్కృతి, జీవితం, పద్యానికి విడదీయలేని బంధం ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే తెలుగుతనానికి ప్రతీక తెలుగు పద్యం. తెలుగు పద్యాలను కంఠస్థం చేయడంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాతృభాషలో విద్యాబోధనతో మనసు చురుకుగా పని చేస్తుంది. ఈ దిశగా ద్విసహస్ర గళ పద్యార్చన ఓ గొప్ప ప్రారంభం కాగలదని ఆకాంక్షిస్తున్నానన్నారు. నేటికీ తెలుగు భాషావేత్తలకు నన్నయ, చిన్నయసూరిలు ప్రాతఃస్మరణీయులని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చిన్నయ్య సూరి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికార భాషా సంఘాన్ని ఈ వేదిక నుంచి అభినందిస్తున్నాను. 2 వేల మంది విద్యార్థులు నన్నయ రచించిన పద్యాల్లోని 108 కంఠస్థం చేసి ఆలపించడం అభినందించదగిన విషయమన్నారు. అవధాని గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ నన్నయ అందించిన ఆంధ్రమహాభారతం అనేక గ్రంథాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆదికవి నన్నయ కామధేనువు వంటివారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, సబ్ కలెక్టర్ అతిథిసింగ్, రాష్ట్ర విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి జ్ఞానమణి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి రాజశేఖర్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ముస్లిం విద్యార్థినులు...

**వైభవంగా శోభాయాత్ర :** ఆంధ్రమహాభారత గ్రంథం ప్రతులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల నడుమ కేబీఎన్ కళాశాల నుంచి తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వరకు వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. కళాక్షేత్రంలో తెలుగుతల్లికి నీరాజనాలు పలికి, గ్రంథాలను ఆమె పాదాల చెంత సమర్పించారు. తొలుత శోభాయాత్రను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించి పల్లకిని మోస్తూ ముందుకు సాగారు. తెలుగుతల్లి, రాజరాజనరేంద్రుడు, నన్నయ వంటి ప్రముఖుల వేషధారణలతో యాత్ర విశేషంగా ఆకట్టుకుంది. యాత్రలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో పాటు బి.సత్యబాబు, మరుపిళ్ల రాజేష్, మహదేవు అప్పాజీ, కొనకళ్ల విద్యాధరరరావు, తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాస్, అన్నం రామకృష్ణారావు, వి.నారాయణరావు, చిట్టూరి ఆనందరామ సుధీర్, గోళ్ల బాబావిజయ్‌కుమార్, చలవాది మల్లికార్జునరావు, పి.లక్ష్మణస్వామి, కొత్తమాసు వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణ, నాగరాజు, జె.వి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు వారికి ప్రాతః స్మరణీయుడు ఆదికవి నన్నయ్య



మాట్లాడుతున్న వెంకయ్య నాయుడు

**● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

**విజయవాడ కల్చరల్, ఆగస్టు 22 :** తెలుగు వారికి ప్రాతఃస్మరణీయుడు ఆదికవి నన్నయ్య అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు పద్యంలో నన్నయ్య, గద్యంలో చిన్నయ్య తెలుగు జాతికి స్ఫూర్తి ప్రదాతలన్నారు. ఆంధ్ర మహాభారత సహస్రాబ్ది మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కేబీఎన్ ప్రాంగణంలో ద్విసహస్ర గళ పద్యార్చన మంగళవారం సాయంత్రం నిర్వహించారు. 2వేల మంది విద్యార్థులు సామూహికంగా 108 పద్యాలను ఆలపించి నన్నయ్యకు నీరాజనాలను పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్య మాట్లాడుతూ ఆదికవి నన్నయ్య రచించిన మహాభారతం అనేక కావ్యాల నిర్మాణానికి ప్రేరణగా నిలిచిందన్నారు. తెలుగునాట తొలి తెలుగు గ్రంథమైన ఆంధ్ర మహాభారత గ్రంథాన్ని రచించిన ముగ్గురు కవుల్లో నన్నయ్య ఆదికవిగా ఉంటే మూడో కవి తిక్కనామాత్యుడు తమ నెల్లూరు జిల్లా వారు కావడంతో మాతృభాషాభిమానం రెట్టింపైందని చమత్కరించారు. ఇటీవల పరభాషా వ్యామోహంతో మాతృభాషను నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఈ చారిత్రక నేపథ్యంలో రాజరాజనరేంద్రునికి పట్టాభిషేకం జరిగి వెయ్యేళ్లు పూర్తయిందని తెలిసిందని, దీనిపై మరింత పరిశోధనలు జరగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మాతృభాష న్యూనత భావం పోగొట్టి ధైర్యాన్నిస్తుందన్నారు. తెలుగు భాష ఉచ్చరిస్తుంటే అక్షర శక్తి శరీరంలో ఉండే 74వేల నాడులను ప్రజ్వలింపచేస్తాయన్నారు. ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ్య కామధేనువు వంటి వారన్నారు. నన్నయ్య కావ్యం అనేక గ్రంథాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. రాజరాజనరేంద్రుడు సైతం నన్నయ్య వంటి సాహితీమూర్తి వలనే చరిత్రలో సుస్థిరమైన స్థానం సంపాదించారని వివరించారు.తొలుత సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు నన్నయ్య ఏకపాత్రతో ప్రారంభించారు. ఎమ్మె ల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి, సబ్ కలెక్టర్ అదితి సింగ్ ప్రసంగించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాస్, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, తెలుగు విభాగ అధ్యాపకులు కె.రామకృష్ణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ జితేంద్ర, డాక్టర్ జేవీ చలపతిరావు పాల్గొన్నారు.



## 'భారత ఆణిముత్యాలు' ఆవిష్కరణ

కేబీఎన్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఆంధ్ర మహాభారత అవతరణ సహస్రాబ్ది ఉత్సవాల్లో 'నన్నయ భారత ఆణిముత్యాలు' పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు.

సాక్షి

# వైభవంగా ద్విసహస్ర గళ పద్యార్చన

- విజయవాడ కేబీఎన్ కళాశాలలో నిర్వహణ
- 108 పద్యాలను ఆలపించిన 2,000 మంది విద్యార్థులు



**వెంకయ్య నాయుడు**

**వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ):** ప్రతి వ్యక్తి జీవితంలో మాతృభాష భాగమైనప్పుడే ఆ సమాజ భాషా సంస్కృతులు కలకాలం శోభిల్లుతాయని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. ఆంధ్ర మహాభారత సహస్రాబ్ది మహోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ వన్‌టౌన్‌లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం ద్విసహస్ర గళ పద్యార్చన వైభవంగా నిర్వహించారు. రెండు వేల మంది విద్యార్థులు సామూహికంగా 108 పద్యాలను ఆలపించి నన్నయకు నీరాజనాలు పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యానాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాషకు లేని మనదైన గొప్ప సంపద తెలుగు పద్యం అని అన్నారు. ఇటీవల తెలుగు అధికార భాషా సంఘం ఆధ్వర్యాన పరవస్తు చిన్నయసూరి విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ కామధేనువు వంటివారని, ఆయన అందించిన కావ్యం అనేక గ్రంథాలకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తొలుత సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు నన్నయ్య ఏకపాత్రాభినయంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, కృష్ణా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జ్ఞానమణి, సబ్ కలెక్టర్ అదితిసింగ్ ప్రసంగించారు. కేబీఎన్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టి.శేషయ్య, టి.శ్రీనివాసు, కోశాధికారి ఎ.రామకృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వైభవం చాటుదాం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- పల్లకీలో ఆంధ్రమహాభారత గ్రంథాలు ఊరేగింపు
- వేలాది మంది విద్యార్థులతో శోభాయాత్ర

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. తెలుగులో తొలి గ్రంథమైన ఆంధ్ర మహాభారతాన్ని ఆదికవి నన్నయ్య రచించి వెయ్యేళ్లు పూర్తి చేసుకోగా, ఆ రచనకు ప్రోత్సాహాన్నిచ్చిన రాజరాజనరేంద్రుడు కూడా విజయవాడ ప్రాంతంలో పట్టాభిషిక్తుడై ఈ ఏడాదికి వెయ్యి సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో తెలుగు వారి తొలి గ్రంథమైన ఆంధ్ర మహాభారత ప్రతులను పల్లకీలో ఉంచి ఊరేగించారు. వేలాది మంది విద్యార్థులు శోభాయాత్రగా బయలుదేరి తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్ద ఉన్న తెలుగుతల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ తెలుగుతల్లికి నీరాజనాలు పలికి గ్రంథాలను ఆమె పాదాల వద్ద సమర్పించారు. శోభాయాత్రను ప్రారంభించిన కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడతూ దేశభాషలందు తెలుగులెస్సగా అనేక మంది ప్రముఖులు పలికిన విషయాలను గుర్తు చేశారు.

**భాష విస్తరణకు చర్యలు..**

శాసనసభ్యుడు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాష పటిష్టత, విస్తరణ కోసం తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాషా చరిత్ర, విశిష్టతను తెలియజేసేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో మందికి స్ఫూర్తి నందిస్తుందన్నారు.

**ఆకట్టుకున్న శోభాయాత్ర..**

తొలుత శోభాయాత్రను ప్రారంభించిన కలెక్టర్ ఢిల్లీరావు, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆంధ్ర మహాభారత కావ్యాలను ఉంచిన పల్లకీని మోస్తూ ముందుకు సాగారు. తెలుగుతల్లి, రాజరాజనరేంద్రుడు, నన్నయ్య తదితర ప్రముఖుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. మంగళవాయిద్యాలతో పల్లకీలో గ్రంథాలను ఊరేగించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయి సత్యబాబు, మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పాజీరావు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, హిందూహైస్కూల్స్ కమిటీ అధ్యక్షుడు చిట్టూరి ఆనందరామసుందర్, పొట్టిశ్రీరాములు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, పి. లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.



**తెలుగు తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు**



**మహాభారత గ్రంథాల పల్లకీని మోస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి చిత్రంలో మేయర్‌భాగ్యలక్ష్మి**

# ● ద్విసహస్ర గళ పద్యార్చన



మహాభారతం నుంచి 108 పద్యాలను పఠిస్తున్న రెండువేల మంది విద్యార్థులు

ఆంధ్ర మహాభారత సహస్రాబ్ది మహోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ వన్‌టౌన్‌లోని కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ద్విసహస్ర గళ పద్యార్చన వైభవంగా జరిగింది. రెండు వేల మంది విద్యార్థులు సామూహికంగా నన్నయ మహాభారతం నుంచి 108 పద్యాలను ఆలపించారు. ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఏపీ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి, సబ్‌కలెక్టర్ అదితి సింగ్ తదితరులు ప్రసంగించారు.

–వన్‌టౌన్(విజయవాడపశ్చిమ)



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. చిత్రంలో ఎమ్మెల్యే వెలంపల్లి, గరికపాటి, ఎల్.వి.సుబ్రహ్మణ్యం



మేయర్ రాయన భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న ముప్పవరపు వెంకయ్య నాయుడు తదితరులు

# మాతృభాష జీవితంలో భాగస్వామ్యం కావాలి

● పూర్వ ఉపరాష్ట్రపతి ఎమ్ వెంకయ్యనాయుడు





**విజయవాడ పశ్చిమ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** కేబిఎన్ కళాశాలలో మంగళవారం జరిగిన వైభవంగా ద్విసహస్ర గళ పద్యార్చన హాజరైన వెంకయ్యనాయుడు తెలుగుతనం ఉట్టిపడేలా తన ప్రసంగంతో సభికులను అబ్బురపరిచారు. గరికపాటి, ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రతి వ్యక్తి జీవితంలో మాతృభాష భాగస్వామ్యమైనప్పుడే ఆ సమాజ భాషా సంస్కృతులు వర్ధిల్లుతాయని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆంధ్ర మహాభారత సహస్రాబ్ది మహోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో ద్విసహస్ర గళ పద్యార్చన కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. రెండు వేల మంది విద్యార్థులు సామూహికంగా 108 పద్యాలను ఆలపించి నన్నయ్యకు నీరాజనాలను పలికారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ముప్పవరపు వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగు భాషా వైభవం అపూర్వమైనదన్నారు. తెలుగు పద్యం ప్రపంచంలో ఏ భాషకు లేని గొప్ప ఆంధ్రుల సంపదన్నారు. దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాతృభాషను విస్మరిస్తే ఆ సమాజానికి మనుగడ కష్టమన్నారు. మాతృభాషలో పట్టు సాధించినవారు అన్ని భాషల్లోనూ సాధికారతను సాధించే శక్తియుక్తులందుతాయన్నారు. ఇటీవల పరభాషా వ్యామోహంతో మాతృభాషను నిర్లక్ష్యం చేయటం పరిపాటిగా మారిందన్నారు. మాతృభాష కన్నులాంటిదన్నారు. పరభాష కళ్లజోడు వంటిదన్నారు. ఎన్ని కళ్లజోళ్లు అయినా మార్చవచ్చుని కానీ కంటిని మార్చటం కుదరదన్నారు. చిట్టిపొట్టి పదాలతో పరభాషకు దాస్యం చేయటం తగదన్నారు. తెలుగులోని పేర్లను పూర్తిగా చదవటం ద్వారా భాషను మరింత పరిపుష్టం చేసుకోవచ్చుని వివరించారు. తెలుగునాట తొలి తెలుగు గ్రంథమైన ఆంధ్ర మహాభారత గ్రంథాన్ని రచించిన ముగ్గురు కవుల్లో నన్నయ్య ఆదికవిగా ఉంటే మూడో కవి తిక్కన్నమాత్యుడు తమ నెల్లూరు జిల్లా వారన్నారు. అందువలన తనకు భాషాభిమానం ఎక్కువని చమత్కరించారు. నన్నయ్య తెలుగు భాషా వైభవానికి శ్రీకారం చుట్టరన్నారు. తెలుగు వెలుగు శాశ్వతమైనదన్నారు. భాషను పలికినంత కాలంల మనం సైతం చక్కగా వెలుగుతామని వివరించారు. ఆంధ్ర మహాభారత సహస్రాబ్దిని పురస్కరించుకొని రెండు వేల మంది విద్యార్థులు 108 పద్యాలను ఏకకాలంలో సామూహికంగా పఠించటం తన మనస్సుకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ చారిత్రిక నేపథ్యంలో రాజరాజనరేంద్రునికి పట్టాభిషేకం జరిగి వెయ్యేళ్ల కాలం పూర్తయిందని తెలిసిందని, దీనిపై మరింత పరిశోధనలు జరగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. 108 పద్యాలను ఆలపించిన విద్యార్థులను చూడటం కోసం ఇక్కడకు వచ్చానని, వారిని, కళాశాల యజమాన్యాన్ని అభినందించారు. ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ్య కామధేనువు వంటి వారన్నారు. నన్నయ్య అందించిన కావ్యం అనేక గ్రంథాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. కవులు వలనే ఆయా కాలాల్లో

- 2లో

# కాకరపర్తి భావనారాయణ కళాశాల

(స్వయంప్రతిపత్తి)

కొత్తపేట, విజయవాడ-1.

(నిర్వహణ: ఎస్.కె.పి.వి.వి. హిందూ హై స్కూల్స్ కమిటీ)

SKPVV INSTITUTIONS

Educating the Community since 1907

## ఆత్మీయ స్వాగతం

## ద్విసహస్రగళ పద్యార్చన

ఆంధ్రమహాభారత అవతరణ సహస్రాబ్ది సందర్భంగా

2000 మంది విద్యార్థులచే
ఒకే సమయంలో
నన్నయ మహాభారతం నుంచి
108 పద్యాల పఠనం

**తేది:** 22.08.2023, మంగళవారం

**సమయం:** సాయంత్రం గం.4.00 లకు

**వేదిక:** కళానికేతన్, కె.బి.ఎన్.కళాశాల ప్రాంగణం



**నిర్వహణ: తెలుగు విభాగం, కె.బి.ఎన్.కళాశాల**

కవులు, కళాకారులు, రచయితలు, విద్యార్థులు, అధ్యాపకులు,
తెలుగు భాషాభిమానులు...

**అందరికీ సాదర ఆహ్వానం**



# మహాభారత శోభాయాత్ర

**22.08.2023, ఉదయం గం.07.30 లకు**

1000 మంది విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, అధ్యాపకులు, యాజమాన్యం, కవులు, కళాకారులు, రచయితలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో...

- కె.బి.ఎన్.కళాశాల నుంచి తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం వరకు
- మహాభారత గ్రంథాల పల్లకీ ఊరేగింపు
- తెలుగుతల్లి పాదాలకు మహాభారత గ్రంథాల సమర్పణ

## శోభాయాత్ర ప్రారంభకులు

**గౌ॥ శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారు**

శాసనసభ్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం

## విశిష్ట అతిథి

**గౌ॥ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు,** మేయర్, విజయవాడ నగరపాలక సంస్థ

## గౌరవ అతిథులు

**గౌ॥ శ్రీ ఎస్. దిల్లీరావు గారు,** కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా

**గౌ॥ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు,** కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ

**గౌ॥ శ్రీ క్రాంతి రాణా టాటా గారు,** కమీషనర్ ఆఫ్ పోలిస్, విజయవాడ

# ద్విసహస్రగళ పద్యార్చన

**22.08.2023, సాయంత్రం గం.04.00లకు**

2000 మంది విద్యార్థులచే ఒకే సమయంలో
నన్నయ మహాభారతం నుంచి 108 పద్యాల పఠనం

## ముఖ్య అతిథి

**గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు**
మాజీ ఉపరాష్ట్రపతి

## ప్రత్యేక అతిథి

**గౌ॥ శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారు**
శాసనసభ్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం

## ఆత్మీయ అతిథి

**ఆచార్య కె.హేమచంద్రారెడ్డి గారు**
ఛైర్మన్, ఉన్నత విద్యామండలి, ఆంధ్రప్రదేశ్

## విశిష్ట అతిథి

**బ్రహ్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు గారు**
పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహా సహస్రావధాని

## గౌరవ అతిథులు

**శ్రీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం గారు**
పూర్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఆచార్య జి.జ్ఞానమణి గారు,** ఉపకులపతి, కృష్ణా విశ్వవిద్యాలయం

**ఆచార్య పి.రాజశేఖర్ గారు,** ఉపకులపతి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం



## కార్యక్రమ నేపథ్యం

1. తొలి తెలుగు కావ్యం మహాభారతం అవతరించి వెయ్యేళ్ళు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భం
2. రాజరాజ నరేంద్రుడు పట్టాభిషేకం చేసుకున్న ప్రాంతం విజయవాడ అని వెలుగులోకి తీసుకురావటం
3. రాజరాజ నరేంద్రుడు పట్టాభిషేకం చేసుకున్న ఆగష్టు 22వ తేదీని ప్రచారంలోకి తీసుకురావటం

## కార్యక్రమ లక్ష్యాలు

1. రెండు వేల మంది డిగ్రీ విద్యార్థులకు తెలుగులో 108 పద్యాలు నేర్పించడం, వాటిని కంఠస్తం చేయించడం
2. ఆంగ్ల భాషా వ్యామోహంలో తెలుగును మర్చిపోతున్న ఇప్పటితరానికి తెలుగు పద్యమధురిమలు, వైభవం తెలియజేయడం
3. తెలుగువారి గొప్ప ప్రక్రియ పద్యానికి పునర్వైభవం తీసుకురావడం. పద్యం పట్ల ఇప్పటితరానికి ఆసక్తి కలిగించడం
4. తొలి తెలుగుకవి నన్నయ గురించి ఇప్పటితరానికి మరోసారి గుర్తుచేయడం.
5. ఆదికావ్యం మహాభారతం గురించి వేలాది మంది చర్చించుకునేలా చేయడం, తద్వారా మన ప్రాచీన సాహిత్యం పట్ల అధ్యయనాన్ని పెంచడం

'ఆదికవి నన్నయ'

ఏకపాత్ర అభినయం

**శ్రీవాడ్రేవు సుందర్రావు**

విశ్రాంత అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తణుకు